# మృగము యొక్క ముద్ర

# (666)

**మృగము యొక్క ముద్ర గురించి పరిశుద్ధ గ్రంథము ఏమి చెప్పుచున్నది?**

| ప్రకటన 13:15-18 | |
|---|---|
| 15. మరియు ఆ మృగము యొక్క ప్రతిమ మాటలాడునట్లును, ఆ మృగము యొక్క ప్రతిమకు నమస్కారము చేయని వారిని హతము చేయునట్లును, ఆ మృగము యొక్క ప్రతిమకు ప్రాణమిచ్చుటకై దానికి అధికారమియ్యబడెను. 16,17. కాగా కొద్దివారు గాని, గొప్పవారు గాని, ధనికులు గాని, దరిద్రులు గాని, స్వతంత్రులు గాని, దాసులు గాని, అందరును తమ కుడిచేతి మీదనైనను, తమ నొసటియందైనను ముద్ర వేయించుకొనునట్లును, ఆ ముద్ర, అనగ ఆ మృగము పేరైనను, దాని పేరిట సంఖ్యయైనను గలవాడు తప్ప, క్రయవిక్రయములు చేయుటకు మరి యెవనికిని అధికారము లేకుండునట్లును అది వారిని బలవంతము చేయుచున్నది. 18. బుద్ధిగలవాడు మృగముయొక్క సంఖ్యను లెక్కింపనిమ్ము. అది యొక మనుష్యుని సంఖ్యయే; ఆ సంఖ్య ఆరు వందల అరువది యారు. అందులో జ్ఞానము కలదు. |  |

| ప్రకటన 14:9-11 | |
|---|---|
| 9. మరియు వేరొక దూత అనగా మూడవ దూత వీరి<br>వెంబడి వచ్చి గొప్ప స్వరముతో ఈలాగు చెప్పెను - ఆ<br>క్రూరమృగమునకు గాని, దాని ప్రతిమకు గాని యెవడైనను<br>నమస్కారము చేసి, తమ నొసటి యందేమి,<br>చేతిమీదనేమి ఆ ముద్ర వేయించుకొనిన యెడల 10.<br>ఏమియు కలపబడకుండ దేవుని ఉగ్రత పాత్రలో<br>పోయబడిన దేవుని కోపమను మధ్యమును వాడు<br>త్రాగును. పరిశుద్ధ దూతల యెదుటను, గొఱ్ఱెపిల్ల<br>యెదుటను అగ్ని గంధకములచేత వాడు బాధింపబడును.<br>11. వారి బాధసంబంధమైన పొగ యుగయుగములు<br>లేచును; ఆ క్రూరమృగమునకు గాని దాని ప్రతిమకు గాని<br>నమస్కారము చేయువారును, దాని పేరుగల ముద్ర<br>యెవడైనను వేయించుకొనిన యెడల వాడును<br>రాత్రింబగళ్ళు నెమ్మదిలేని వారై ఉందురు. |  |

ఇది ఎలా సంభవించును అనేదానిపై చాలా ఊహాగానములు కలవు గాని, ఇది మాత్రము జరిగి తీరును.

ఎవరైతే ఈ మృగపు ముద్రయైన 666 ధరిస్తారో వారు తప్పక అంతమైపోతారు. **వెనుకకు మరలుటకు గాని, పాపక్షమాపణకు గాని, మరియొక అవకాశము గాని, విడుదల గాని, రక్షణ గాని వీరికి ఉండవు. నేను ఆ మృగపు ముద్రయైన 666 ను ధరించిన పరిస్థితిని దేవుడు గ్రహించి, కరుణతో క్షమించి, నా ప్రాణమును మరణమునుండి తప్పించు అవకాశమేలేదు.** నేను భయపడనవసరము లేదు, నేను ఆ ముద్రను ధరించినప్పటికి రక్షించబడాతానని తలంచుచున్నావా? **ఇది పూర్తిగా తప్పు.**

నీవు ఒకవేళ ఈ మృగపు గుర్తును నీ నొసటియందైన, చేతిపైనయినను ధరించినట్లయితే, నీవు నశించిపోతావు. నీకు రక్షణ ఉండదు. నీవు ఆ మృగమునకు దాసుడవు. ఆ ముద్ర నీవు గ్రహించినపుడు గొప్ప వత్తిడిలో, బాదలో ఉండియుండవచ్చు. అది అనేక సమస్యలను పరిష్కరించి జీవించడనికి ఏకైక మార్గముగా కనబడి ఉండియుండవచ్చు. చిత్రహింసలు, ప్రాణముపోతుందేమోనని దిగులు, ఉద్యోగం కోల్పోతామనే భయం, పిల్లలని పోగొట్టుకోవడము, ఆస్తులను, గౌరవాన్ని, స్వేచ్చను, అవయువాలను కోల్పోవడము వంటి దారుణమైన పరిస్థితులు ఉండియుండవచ్చు. ఒక వేళ ఎవరైనను ఆ ముద్ర ధరించుటకు ఇష్టపడనియెడల సాతాను అట్టివారిని తల నరికి చంపి వదలివేయడు, ఆ ముద్రను ధరించుటకు అంగీకరించు వరకు సాతాను వారిని అనేకమైన కౄర హింసలకు గురిచేస్తాడుఅని ప్రవక్తలు బయలుపరచారు. ఆ ముద్ర లేకుండా నీవు కొనలేవు, అమ్మలేవు. ఆ సమయములో ఆ ముద్రను ధరించుట కంటె చనిపోవడానికి సిద్దపడడమే మేలు. సాతాను ఎన్ని కౄర హింసలకు గురిచేసినను, ఆ ముద్రను ధరించుట కంటే చావసిద్దపడడం మేలు. తప్పు నిర్ణయం తీసుకోవద్దు, లోబడిపోవద్దు, ఆ ముద్రను గనుక ధరిస్తే, వారు ఒక వేళ విశ్వాసులైనప్పటికి ఎన్నటెన్నటికి దేవుని ఉగ్రతను తప్పించుకోలేరు.

శ్రమలనుండి తప్పించుకొనుటకు, ఆ ముద్రను ధరించుకొట తప్పించుకొనుటకు ఆత్మహత్యే మార్గమని తలంచవద్దు. ఆత్మహత్య ఎంత మాత్రము పరిష్కారము కాదు గాని నీవు విశ్వాసివైనప్పటికి అది నిన్ను తిన్నగా నరకానికి తీసుకుపోతుంది. నీవు విశ్వాసివి కాకుండా, ఆ ముద్రను ధరించకుండినప్పటికిని నీవు రక్షింపబడలేవు. ఏసు నందు నమ్మిక యుంచి, ఆయనను నీ సొంత రక్షకునిగా అంగీకరించి ఆముద్రను ధరించకుండా ఉన్నట్లైతేనే నీవు రక్షించబడతావు.

| |
|---|
| ఎవరైతే ఆ ముద్రను ధరించుటకు నిరాకరించి తమ విశ్వాసం నిమిత్తమై హతశాక్షులౌతారో వారికి మాత్రమే రక్షణ దొరుకుతుంది. |



ప్రకటన 20:4

అంతట సింహాసనములను చూచితిని; వాటి మీద ఆశీనులై ఉండు వారికి విమర్శచేయుటకు అధికారమియ్యబడెను. మరియు క్రూరమృగమునకైనను దాని ప్రతిమకైనను నమస్కారము చేయక తమ నొసళ్ళయందుగాని, చేతులయందుగాని దాని ముద్ర వేయించుకొనని వారిని, ఏసు విషయమై తామిచ్చిన సాక్ష్యము నిమిత్తమును దేవుని వాక్యము నిమిత్తమును శిరచ్ఛేదనము చేయబడినవారి ఆత్మలను చూచితిని. వారు బ్రతికిన వారై , వేయిసంవత్సరములు క్రీస్తుతోకూడా రాజ్యము చేసిరి.



Translated to Telugu by T. J. H. Prasad Babu, prasadbabutjh@gmail.com